నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 10 ఆగస్టు 2023



మహాయాగం ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలన

నవతెలంగాణ జడ్చర్ల



శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ గారితో కలసి మహాయాగం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి .జడ్చర్లలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిర్వాహకులకు సూచించారు. 24వ వార్డు క్లబ్ రోడ్ లోని సమీకృత బాలుర వసతిగృహం వద్ద ఈనెల 14 నుంచి 27 వరకు నిర్వహించనున్న మహాయాగం ఏర్పాట్లను స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అన్ని సౌకర్యాలు కలిపిస్తామని తెలిపారు. అంతకుముందు శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీతో గారితో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి యాగం ఏర్పాట్లపై చర్చించారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సంగీత నాటక ఆకాడమీ మాజీ అధ్యక్షుడు శివకుమార్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, లత, జ్యోతి కృష్ణారెడ్డి, నర్సింలు, ముడ డైరెక్టర్లు, శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, మచ్చుల శీను, బి ఆర్ఎస్ నాయకులు రామ్మోహన్, సూర్య రెడ్డి, బిబిఆర్ డెవలపర్ మన్యం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ -బాలానగర్.

రాజాపూర్ మండల నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఉదయం 10 గంటలకు జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం భవన పంచాయతీ భవనాన్ని గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి పరిశీలించారు.

గృహలక్ష్మి పథకం గడువు ఆగస్టు 30కి పెంచాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -జడ్చర్ల

గృహలక్ష్మి పథకం గడువు ఆగస్టు 30 నాటికి పెంచాలి. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిస్థలం కోసం దరఖాస్తులు చేసుకోవలసిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆగస్టు 30 నాటికి సమయం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో గల సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కే నాగరాజు, అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం 3లక్షలపరిహారం 5లక్షలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క సమావేశంలో మండల కార్యదర్శి పి.జగన్ సభ్యులు సత్తయ్య,పరుశురాం ,లక్ష్మీదేవి , ఎండి మున్నా పాల్గొన్నారు.

రాజాపూర్ తహసీల్దారుగా విద్యాసాగర్ రెడ్డి

నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల తహసీల్దార్ గా బుధవారం విద్యాసాగర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పని చేసిన రాంబాయి గద్వాలకు బదిలీ అయ్యారు ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా నుండి రాజాపూర్ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ బాలానగర్

బాలానగర్ :మండల పరిధిలో ని ఉడిత్యాల్ గ్రామానికి చెందిన దేవుని కృష్ణయ్య 70 సంవత్సరాలు అనారోగ్యంతో బుధవారంమరణించారు. ఈ విషయం శ్రీధర్ గౌడ్ కు తెలిసినా వెంటనే వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు ఖర్చుల కోసం 5000/ రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోరైతు అధ్యక్షులు నర్సింగ్ రావు వార్డ్ మెబర్స్ పి.జి.లింగం పొట్లపల్లి శేఖర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ఎర్ర యాదయ్య రామని కుమార్ ఆవుల నరేందర్ చిన్నానోళ్ళ మహేష్ శివ మహేష్ సురేష్ వంశీ వెంకటయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు .

పాత పెన్షన్ కోసం చలో హైదరాబాద్

మహబూబ్ నగర్ : పాత పెన్షన్ కోసం ఉద్యోగులందరూ చలో హైదరాబాదుకు తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షులు సన్నాతన బాలస్వామి కోరారు. బుధవారం జిల్లా పరిషత్ లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో సీపీఎస్ సంఘ నాయకులు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత పెన్షన్ కోసం పద హైదరాబాద్ అని, జిల్లా పరిషత్ గ్రౌండ్ మహబూబ్నగర్ నుండి ఉదయం 11 గంటలకు బస్సులు బయలుదేరినని వాటిలో భారీ సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మహిళలు పాల్గొని హైదరాబాద్లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ ప్రభుత్వాలు అమలు పరచడం లేదని అన్నారు ఉద్యోగం నుంచి రిటర్న్ తర్వాత పెన్షన్ ఒకటే ఆసరా అని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కే ఎం చంద్రకాంత్ జిల్లా నాయకులు ఇనాయత్, బాలరాజు, శ్యామ్సన్, అనిత, కళావతి, మాధురి, విజయ, సంధ్య, ఆనంద్, రవికుమార్, విజయ్ కుమార్, అశోక్ ,వీరేష్, వెంకట్ రెడ్డి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

సీపీఐకి భాగి కృష్ణ యాదవ్ రాజీనామా

జడ్చర్ల : సీపీఐ, ఏఐటీయూసీ కార్మిక సంఘ జిల్లా అధ్యక్ష పదవి కి భాగి కృష్ణ యాదవ్ రాజీనామా చేశారు. . భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జడ్చర్ల మండల కార్యదర్శిగా ,ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా ఉంటూ ప్రజా సమస్యలపై ఇంతకాలంగా పోరాటం చేసి ఉన్నాను ప్రస్తుతం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి కి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా ఉన్న పదవులకు రాజీనామా చేస్తున్నానని పత్రికా విలేకరులకు తెలిపారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

నవ తెలంగాణ- మిడ్జిల్

బీసీ కులవృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిర్వహిస్తున్న అధికారికంగా పాల్గొనవలసిన ప్రజా ప్రతినిధులు అధికారులు కానీ ప్రభుత్వ కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ కార్యక్రమంగా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించిన జడ్చర్ల కౌన్సిలర్ పై దాడి చేస్తారని బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిఆర్ఎస్ కార్యకర్తల తీరుపై మండిపడ్డారు. దాడిని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై. మండల అధ్యక్షులు నరేంద్ర ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జడ్చర్ల నియోజకవర్గం లో బీసీ బందు లక్ష రూపాయల చెక్కుల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి రాజు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ దౌర్జన్యాలు జిల్లా కలెక్టర్ గారి ముందే ఒక జాతీయ పార్టీకి చెందిన మహబూబ్నగర్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ కుమ్మరి రాజు పై దాడి చేయడం బిఆర్ఎస్ అరాచక పాలనకు ఇది నిదర్శనం విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒక ప్రజా ప్రతినిధిగా ఇది అధికార పార్టీ కార్యక్రమాన్ని ఒక రాజకీయ పార్టీ మీటింగా చేయడం మంచిది కాదని అడిగినందుకు ప్రజల ద్వారా ఎన్నుకోబడిన నాయకుడి పైన దాడి ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి శేఖర్, మండల కోశాధికారి రామకృష్ణ , మండల కార్యదర్శి శేఖర్ దళిత మోర్చా మండల అధ్యక్షులు విష్ణు భాయ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మల్లేష్, రాఘవేందర్, అరవిందు, గోపి, నరేష్, సతీషు ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులుకు బస్ పాసుల పంపిణీ

నవతెలంగాణ జడ్చర్ల



విద్యార్థులు బాగా చదివి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. జడ్చర్ల పట్టణంలోని సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బస్ పాసులను పంపిణీ సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని పలు పాఠశాలలకు సంబంధించిన (700) మంది విద్యార్థులకు ఉచిత బస్ పాసులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, ఎంఈఓ మంజులాదేవి, కౌన్సిలర్ దేశ వాలి సతీష్ కుమార్, మూడ డైరెక్టర్ శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు రామ్మోహన్, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- హన్వాడ



హన్వాడ మండలానికి బదిలీపై వచ్చిన నూతన తహసీల్దార్ కిష్ట నాయక్ గురువారం పదవి బాధ్యతలు తీసుకున్నారు వికారాబాద్ జిల్లా నుండి మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలానికి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్ నూతనంగా వచ్చిన తహసీల్దారు కు సిబ్బందిని పరిచయం చేశారు అనంతరం ఎంపీపీ కార్యాల యంలో తహసీల్దార్ కిష్టయ్యకు ఎంపీపీ బాలరాజ్ టిఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి ఎంపీడీవో ధనంజయ గౌడ్ సాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్ ఆర్ఐ సాదిక్ పాషా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

11న మండల సమావేశం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 11న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మందిరంలో ఎంపీపీ కమల అధ్యక్షతన జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు ఈ సమావేశానికి మండల శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు.

ప్రభుత్వ పథకాలన్నీ కొందరికేనా ?

- ప్రజల ఆరోపణ

నవతెలంగాణ- బాలానగర్



తెలంగాణ ప్రభుత్వం బడుగు. బలహీన .బీసీ మైనారిటీవర్గాల అభ్యున్నతి కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టితే స్థానిక టిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలకు ఎంపిక చేసి రాష్ట్ర రాజధానికి పంపుతున్నట్లు తెలిసింది. గతంలో రైతులకు ఒక్కొక్క గ్రామానికి మూడు ట్రాక్టర్లు పంపిణీ చేయగా టిఆర్ఎస్ కార్యకర్తలు కె వచ్చాయి అవి ఏవి కార్యకర్త వద్ద ప్రస్తుతం లేవు అమ్మేసుకున్నారు. నిన్న గాక మొన్న బీసీ బందు పేరుతో ఒక్కొక్క గ్రామంలో 50 మంది దరఖాస్తులు చేసుకోగా కేవలం ఒక్కొక్క గ్రామానికి రెండు మూడు చొప్పున వారి ఇష్టం వచ్చిన కార్యకర్తలకే లిస్టు పంపడంతో వారికే మంజూరైనట్లు తెలిపారు. నేడు గృహలక్ష్మి పేరుతో మహిళలను మభ్యపెట్టడంతో మహిళలు గృహలక్ష్మి పేరు మీద తమకు ఖాళీ స్థలం ఉంటే 3 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పటంతో గిరిజన మహిళలతో సహితం బుధవారం బాలానగర్ తహసీల్దార్. ఎంపీడీవో కార్యాల యం ఆవరణలో కుల ఆదాయ ఆధార్ ఓటర్ ఐడి రేషన్ సర్టిఫికెట్ల కోసం మీసేవ మీసేవ కేంద్రాల వద్ద బారులు తీరి ఒక్కొక్క సర్టిఫికెట్ కు వెయ్యి రూపాయల వరకు ఖర్చు చేసుకొని దరఖాస్తు చేసుకుంటున్నారు .ఎంతమందికి వస్తాయి ఎంతమందికి రావో తెలియదు కానీ. ఒక్కొక్కరు ఒక్కొక్క గ్రామంలో 200కు పైగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. దరఖాస్తు చివరి తేదీ 10వ తేదీ పెట్టడంతో మహిళలు తమ పనులను వదిలిపెట్టిఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా ఉంటే మంచిదని స్థానికులు కోరారు. ఓట్లు దగ్గర పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వివిధ పథకాలలతో ప్రజలను మభ్యపెడుతుంద్రు ఇలాంటి పథకాలు మేము ప్రవేశపెట్టమన్నామా అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

650 మందికి ఐటీ టవర్ లో ఉద్యోగాలు

- దేశంలోనే అతి పెద్ద ఎనర్జీ పార్క్ తో మరో 10వేల ఉద్యోగాలు
- రాష్ట ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శీనివాస్ గౌడ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఎదిర ఐటీ టవర్ లో 658 మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శిల్పారామంలో బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 650 మంది స్థానిక నిరుద్యోగ యువతకు ఈ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 2న నిర్వహించే మెగా జాబ్ మేళాలో జిల్లాలోని 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పాలమూరు అంటేనే లేబర్ అనేలా ప్రపంచమంతా పేరు వచ్చిందని... ఎక్కడ నిర్మాణ పనులు జరిగినా పాలమూరు లేబరే కనిపించేవారని మంత్రి అన్నారు. ఆకలి చావులు వుండేవని, అనేక ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు. ఇప్పుడు ఇంత సర్వాంగ సుందరంగా ముస్తాబైన శిల్పారామం చెత్తాచెదారంతో, పెద్ద చెరువు కట్టపై కాలు మోపడానికి కూడా సందులేని విధంగా ఉండేదని, పట్టణంలో 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, ఇలాంటి ఇబ్బందులు అన్నిటిని అధిగమించి జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో దివిటి పల్లి వద్ద ఐటీ కారిడార్ ను ఏర్పాటు చేశామన్నారు. మొదటి విడత మహబూబ్ నగర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సెప్టెంబర్ 2న 100 కంపెనీలతో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా మరో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామన్నారు. ఇవాళ జరిగిన జాబ్ మేళాలో అవకాశం రాని వారికి కూడా మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బుధవారం నాటి జాబ్ మేళాకు హాజరై ఉద్యోగం రానివారు తిరిగి సెప్టెంబర్ 2న నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని ఆయన కోరారు. . మహబూబ్ నగర్ ఐటి టవర్ లో దేశంలోనే అతి పెద్దదైన ఎనర్జీ పార్కును ఏర్పాటు చేస్తున్నామని, అమరరాజా లీథియం గిగా సెల్ పరిశ్రమ ద్వారా 10వేల మందికి స్థానికంగానే యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అందరూ ప్రభుత్వ ఉద్యోగం కోసం పాకులాడకుండా ప్రైవేటు ఉద్యోగాలలో సైతం చేరాలని సూచించారు. మొత్తం జనాభాలో రెండు శాతం జనాభాకు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రైవేట్ కంపెనీలలో సైతం కష్టపడి రాణించి ఉన్నత స్థాయికి చేరుకునాలని అన్నారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ పారిశ్రామికంగా, పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. దేశంలోనే అతి పెద్దదైన 2097 ఎకరాలలో అర్బన్ ఎకో పార్కును ఏర్పాటు చేశామని... త్వరలోనే 26వేల ఎకరాల్లో జంగిల్ సఫారీ ప్రారంభించనున్నామని తెలిపారు. హన్వాడలో ఫుడ్ పార్క్ రానుందని, మినీ ట్యాంక్ బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్, ఏసీ బోట్ ఏర్పాటు చేస్తున్నామని, శిల్పారామం ఆవరణలో అతి పెద్ద వండర్ అమ్యూజ్ మెంట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే .నరసింహ, టాస్క్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రైతుబంధు డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్, అడిషనల్ ఎస్పీ రాములు, ఆర్డీవో అనిల్ కుమార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ యాదయ్య, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

'క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం '



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేకిగా పనిచేస్తుందని ఆల్ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా 48 గంటల మహా పడవ కార్యక్రమాన్ని కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్లో సభ నిర్వహించారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెంకటేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు నష్టం చేస్తున్నాయని ప్రతిఘటించేందుకు అందరూ సిద్ధం కావాలని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలలో కార్మిక చట్టాలను పూర్తిగా మారుస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకొని రావడం వలన కార్మిక చట్టాలను పూర్తిగా పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగే విధంగా మార్చడం అన్యాయమని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నారని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్, నిత్యవసర, వస్తువులు, ధరలు పెంచి పేద ప్రజలను నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడి, ఆశ, వివో ఏ, మధ్యాహ్నం భోజనం స్కీం వర్కర్లను, చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు తక్కువ ధరలకు సరఫరా చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రభుత్వము గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చెయ్యాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులు అనేక త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల ప్రయోజనాలను బహుళ జాతి సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ టౌన్ హాల్ నుండి భారీ



ఎత్తున ర్యాలీగా తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, ఎన్ కురుమూర్తి, సీఐటీయూ టౌన్ నాయకులు జి.రాజ్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సురేష్, ఆంజనేయులు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సురేష్,ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకుడు బాబుమియా, ప్రజా సంఘాల నాయకులు వర్దగాలన్న, సత్తయ్య, సావిత్రి, యాదమ్మ, సత్యమ్మ, జయమ్మ, బీడీ కార్మిక సంఘం యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండన్న ఈ కార్యక్రమంలో ఆశ, అంగన్వాడి, గ్రామపంచాయతీ, మున్సిపల్, అమాలి, భవన నిర్మాణ కార్మిక సంఘం, పోస్టల్, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, జిల్లాలోని అన్ని కార్మిక సంఘాల కార్మిక వర్గం దాదాపు 1200 మంది పాల్గొన్నట్లు వారు తెలిపారు

స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకం




మహబూబ్ నగర్ : భారతదేశ స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక భూమిక పోషించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో క్విట్ ఇండియా డే పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉప్పుసత్యాగ్రహం, నిరాహార దీక్షలు, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పెద్ద పెద్ద ఉద్యమాల ద్వారా బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టేందుకు మహాత్మా గాంధీ గారితో కలిసి పండిత్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ఎంతో మంది మహానేతలు చేసిన వీరోచిత పోరాటం క్విట్ ఇండియా ఉద్యమ్మం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్, బీజేపీ పార్టీలను గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉద్యమంలో ప్రజలంతా కలిసి రావాలని కోరారు, ప్రభుత్వ రంగ సంస్థలను, భూములను కార్పొరేటర్లకు కట్టబెడుతున్న బిఆర్ఎస్, బీజేపీ లపై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో తిరగబడాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ , దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్, సంజీవ్ ముదిరాజ్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు (వసంత రాఘవేంద్ర రాజు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు లింగం నాయక్ , జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, మరియు మహబూబ్నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె విరమణ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె ప్రభుత్వం నుంచి హామీ రావడంతో సమ్మె విరమణ చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. బుధవారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ డిఆర్వో రవికుమార్, డిపిఓ వెంకటేశ్వర్లు , డీఎల్పిఓ వరలక్ష్మి , డిపిఓ సూపరింటెంట్ రాజశేఖర్ రెడ్డి విడివిడిగా వినతి పత్రాలు ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా జేఏసీ చైర్మన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి ,తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జి నారాయణ, భూత్పూర్ మండల కార్యదర్శి ఏ మైబులు కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ 35 రోజుల సమ్మె అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనిమిదో తేదీ జరిగిన చర్చల ఫలితంగా 15 డిమాండ్లకు గాను 13 డిమాండ్లు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ మేరకు మరియు ముఖ్యమంత్రి గారి సమక్షంలో జేఏసీ నాయకులతో జీతాల పెంపుదల గురించి ప్రకటిస్తారని హామీని ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా విరమించడం జరిగిందని 15 రోజుల్లో రాతపూర్వకంగా జీవోలు ,జీతాల పెంపుదల పెర్మనెంట్ ప్రకటించనిచో మళ్లీ సమ్మెలోకి వెళ్తారని. జిల్లా అధికారులకు వారు తెలిపారు కావున రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమ్మె వాగ్దానం మేరకు తక్షణమే సమస్యలు పరిష్కరించి గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తూ రాతపూర్వక జీవోలు విడుదల చేయాలని కోరుతూ బుధవారం రోజు వినతి పత్రాలు ఇచ్చారు

కరాటే విద్యార్థులకు ఎస్పీ అభినంధనలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఇటీవలే జరిగిన జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం జిల్లా ఎస్పీ కె.నరసింహ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో కటాస్ విభాగంలో జి.రూప, సుజన, లాంగ్ వెపన్ విభాగంలో మనస్విని ప్రథమస్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు.

పేదలకు వరం గృహలక్ష్మి : ఎంపీపీ



హన్వాడ : పేదలకు సొంతింటి కలను గృహలక్ష్మి పథకం ద్వారా తీరని ఉందని మండల పరిషత్ అధ్యక్షులు ఏ బాలరాజ్ సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద మహిళలు వారి పేర్లపై గృహలక్ష్మి పథకం తీసుకొచ్చి సొంతింటి కలలు సహకారం చేసుకునేందుకు గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు బుధవారం నుండి లబ్ధిదారుల దరఖాస్తులు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు నేటితో దరఖాస్తుల స్వీకరణ పూర్తి అవుతుందని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు లబ్ధిదారులు సొంత జాగా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

గృహలక్ష్మి పథకానికి పోటెత్తిన దరఖాస్తులు"

హన్వాడ మండలంలో గురువారం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు పోటెత్తాయి అన్ని గ్రామాల నుండి లబ్ధి దారులు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మండల కేంద్రానికి వచ్చి దరఖాస్తు చేస్తున్నారు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటర్ ఐడి కార్డుల కోసం జిరాక్స్ సెంటర్ లు మీసేవ కేంద్రాలు లబ్ధిదారులతో కిటకిటలాడాయి ఈ పథకానికి దరఖాస్తు మూడు రోజులు ఉన్నందున లబ్ధిదారులు ఎక్కువ సంఖ్యలో వచ్చి దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్నారు లబ్ధిదారులు దరఖాస్తుల కోసం పోటెతడంతో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు


రెగ్యులర్ చేయాలని బొడ్డెమ్మలతో నిరసన



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గడియారం చౌరస్తాలో బొడ్డెమ్మలతో నిరసన తెలిపారు. బుధవారం టౌన్ 6 నుండి ర్యాలీగా వెళ్లి అక్కడ ఆటపాటలతో బొడ్డెమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఇచ్చిన హామీ మేరకు సెకండ్ ఏఎన్ఎం లను తక్షణమే రెగ్యులర్ చేసి మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రజలను కాపాడడంలో ఏఎన్ఎంలు ఎంతో సాహసపేతమైన పని చేశారని వారు గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా సెకండ్ ఏఎన్ఎంలు ఎంత కష్టపడిన ప్రభుత్వాలు గుర్తించడం లేదని వారు ఆరోపించారు. 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. తెలంగాణ సొంత రాష్ట్రంలో ఆరోగ్య శాఖలో కీలక భూమిక పోషిస్తున్న సెకండ్ ఏఎన్ఎం గుర్తించాలని వారు కోరారు. ప్రభుత్వం రెగ్యులర్ చేసేంతవరకు మా ఆందోళనలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంజుల రాణి శ్రీదేవి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

' కేసీఆర్ పాలనను అంతం చేద్దాం '



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ,గిరిజనులకు ఉచిత హామీల ప్రకటనలు ఇస్తు మోసం చేస్తున్న గిరిజన వ్యతిరేకిపై మర్లబడదాం, కెసిఆర్ పాలనను అంతమొద్దిద్దాం అని గిరిజన ఆదివాసీ జిల్లా చైర్మన్ వి.లింగం నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఏర్పాటులో భాగంగా ఉచిత హామీలు ఇచ్చి, గిరిజ నులకు అండగ ఉంటాం అని ఓట్లు దండుకుని అధికారం లోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పూర్తిగా మోసం చేసిందనీ వారు ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు 12.49 లక్షల ఎకరాలకు పోడు భూమి పట్టాలివ్వకుండా గిరిజనులను మోసం చేసిండు. భూమిలేని ఎస్టీలకు 3 ఎకరాల సాగు భూమి ఇస్తామని హామీ ఇచ్చి, తర్వాత మాట మార్చాడని ఆరోపించారు. గృహలక్ష్మి రుణం పేరుతో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి 3 రోజుల్లో వ్యవధి ఇవ్వడం దేనికి సంకేతం, కుల, ఆదాయ సర్టిఫికేట్ తీయడానికి వారం రోజుల వ్యవధి ఉండాలి... వైన్స్ టెండర్ కు 15 గడువు ఇచి రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చడానికి పూనుకున్నారని వారు అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు ఒబేతుల్ల కొత్వాల్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధు పథకం కల్పిస్తామన్న హామీని అమలు చేయకుండా దోఖా చేస్తున్నారని అన్నారు. షెడ్యూల్డ్ తెగలకు బడ్జెట్లో కేటాయించిన ప్రత్యేక అభివృద్ధి నిధిలో 41.8శాతం మళ్లించడం, ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసినారు అని చెప్పారు..పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ 2019లో ఆంధ్రప్రదేశ్లో గిరిజన విశ్వవిద్యాలయాన్ని కేంద్రం ఏర్పాటు చేయగా, మన తెలంగాణకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, వసంత రాఘవేంద్ర రాజు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు సాయిబాబా, జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యం.శివ నాయక్ , జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, బద్రు నాయక్, గోపి నాయక్, హరి నాయక్, శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.



గుడిసె వాసులకు గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేయాలి

వనపర్తి : వనపర్తి జిల్లా అమరచింతలోని దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు పంపిణీ చేసి గృహలక్ష్మి పథకానికి అర్హులుగా ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయాలని అమరచింత తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. 2022 సెప్టెంబర్ 6న గుడిసెలు వేసుకుని అక్కడే జీవనం కొనసాగిస్తున్నారని అజయ్ తెలిపారు. ఇప్పటికైనా ఆ స్థలంలో సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 31 వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణానికి ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. మహిళల పేర ప్లాట్లు ఉంటేనే ఇల్లు ఇస్తామని చెప్పటం సరికాదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంను వర్తింపజేయాలని అన్నారు అనంతరం తాహసిల్దార్ చాంద్ భాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మ, వసంత శ్రీనివాసులు, కిరణ్ కుమార్, శారదమ్మ, రేష్మ, మాణిక్యమ్మ,శాంత మంజుల, కాజా, భాను ఖాదర్, మహేందర్, జమ్మన్న, లలిత పాల్గొన్నారు.

ఉద్యమకారుల స్మరణ మన బాధ్యత : ఆర్డీవో



వనపర్తి : క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించుకోడం మన బాధ్యత అని వనపర్తి ఆర్డీవో పద్మావతి అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు లెక్క చేయకుండా పోరాడారని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం వారి కుటుంబ సభ్యులను సన్మానించడం మన బాధ్యత అన్నారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేస్తున్నదన్నారు. అందులో భాగంగా బుధవారం వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ నివాసి, క్విట్ ఇండియా ఉద్యమకారుడు బలరాం భార్య సీతమ్మను ఆర్డీవో పద్మావతి వారి ఇంటికి వెళ్ళి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీతమ్మ తన భర్త బలరాం క్విట్ ఇండియా ఉంద్యమంలో పాల్గొన్న సంఘటనలను గుర్తుకు తెచ్చుకున్నారు.

నేడు వీఆర్ఏలకు నియామక పత్రాల పంపిణీ

వనపర్తి : ఆగస్టు 10 గురువారం జిల్లాలోని వి.ఆర్. ఎ లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 427 మంది వి.ఆర్. ఎ లకు పోస్టింగ్ ఆర్డర్ల ఉత్తర్వు కాపీలు మంత్రి అందజేస్తారని తెలిపారు. 61 సంవత్సరాల వయస్సు కు తక్కువ ఉన్న వి.ఆర్. ఎ లకు మాత్రమే రేపు నియామక పత్రాలు అంది స్తారని పేర్కొన్నారు.ఉత్తర్వులు అందుకోబోయే వీఆర్ఎ లు అందరూ రేపు ఉదయం 9.00 గంటల వరకు ఐడీఓసీ కి చేరుకోవాలని కోరారు.

లబ్ధిదారుడికి ఎల్ఓసి అందజేత

వనపర్తి : వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన రాజు చికిత్స నిమిత్తం రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.

18న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్

వనపర్తి రూరల్ : ఈనెల 18 నుండి 21 వరకు హైదరాబాదు జింఖానా గ్రౌండ్ ,ఎల్బీ స్టేడియం లలో జరిగే ఆల్ ఇడియా సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ల లో పాల్గొని ఆసక్తిగల ప్రభుత్వ శాఖలలో పనిచేసే వనపర్తి జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 11వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి సుధీర్ కుమార్ తెలిపారు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బ్రిడ్జి ,బాస్కెట్ బాల్, కబడి, లాంగ్ టెన్నిస్ ,పవర్ లిఫ్టింగ్ ,టేబుల్ టెన్నిస్, వాలీబాల్ ,హాకీ ,వెయిట్ లిఫ్టింగ్ ,మరి కుస్తీ పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ పోటీలలో పాల్గొనేవారు ఎంప్లాయ్ ఐడి ఆధార్ కార్డు మరియు పనిచేసే కార్యాలయం వివరాలతో జిల్లా యోజన మరియు క్రీడల అధికారి కార్యాలయం వనపర్తిలో సంప్రదించాలని మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9014450718, 9885851813, 9959205995 లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

గృహలక్ష్మి పథకానికి గడువు పెంచాలని కలెక్టరు వినతి

వనపర్తి : తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు పెట్టుకోవడానికి మూడు రోజులు గడువు చాలదని, నెల రోజులు గడువు ఇవ్వాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు, జిల్లా నాయకులు ఎం రాజు, అర్.ఎన్. రమేష్ ,గోపాలకృష్ణ, రాము, నిక్సన్ ,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తు పొడిగించాలి.

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకం దరఖాస్తు గడువులు పొడిగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల, ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడు పెంచాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈనెల 31 దాకా దరఖాస్తు గడువును పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కథలప్ప,ఎంపీఓ బద్రీనాథ్ నాయక్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరంజన్, నాయకులు ధర్మయ్య, మౌలాలి, వెంకటస్వామి, పుల్లమ్మ, నరసమ్మ, నాగరాజు నరసింహ పాల్గొన్నారు

పీఎం ఎన్టి ఏ స్కాలర్షిప్ దరఖాస్తులకు నేడే చివరి తేదీ

వనపర్తి : 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రధానమంత్రి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన స్కాలర్ షిప్ ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఆగస్టు 10వ తేదీ చివరి అవకాశం అని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జూలై 11 నుంచి ఆగస్టు 10వ తేదీ అర్ధరాత్రి వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఆగస్టు 12 నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులను సవరించుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.

ఆజాదీ క అమృత్ మహోత్సవ వేడుకలు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో ఆజాదీక అమృత్ మహోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి పూర్తి చేసుకున్నామన్నారు.75 ఏళ్ల పూర్తికి సూచికగా మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని విద్యార్థులతో కలిసి 200 మొక్కలనునాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి మంజూరు

పెద్దమందడి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇండ్లు లేని వారికి గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం నుండి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పెద్దమందడి మండల రైతు బంధు అధ్యక్షులు రాజప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరాయపల్లి గ్రామంలో గృహలక్ష్మి పథకం దరఖాస్తు సేకరణ నిర్వహించారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడం జరుగు తుందనిన్నారు.

స్వాతికి ఘన సన్మానం

వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామానికి చెందిన ఇటీవల విడుదలైన ఎస్సై పరీక్షల్లో స్వాతి ఎస్సైగా ఎన్నిక కావడం జరిగింది గోపాల్ దీన్నే రైతు కమిటీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కుమ్మరి భాస్కర్ కుమ్మరి భాస్కర్, వెంకటమ్మ దంపతులకు చెందిన రెండో కుమార్తె స్వాతి ఎన్నికైన సందర్భంగా ఘనంగా పూలమాల శాలువాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయకుమార్ పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ , బాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి , గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి వీపనగండ్ల గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, డీలర్ సింగయ్య శెట్టి, టీచర్ రామకృష్ణ ,పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు కల్వరాల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేత

వనపర్తి రూరల్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పైన త్వరలో వనపర్తిలో సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఉన్నారు.

గృహలక్ష్మి పథకం కోసం జనాల బారులు

మదనాపురం : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం అమలు కోసం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కార్యా లయాల చుట్టూ బారులు తీరారు.ఒక వైపు కులం,ఆదాయం సర్టిఫికెట్లతో తహసిల్దార్ కార్యాలయంలో బిజీగా ఉంటూ,మరోవైపు గృహలక్ష్మి దరఖాస్తులను పట్టుకొని ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించారు..

జూరాల కాల్వలో గుర్తుతెలియని శవం లభ్యం

పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని బున్యాదిపూర్ గ్రామ సమీపంలో జూరాల డిస్ట్రిబ్యూటర్ 19 కాలువలో గుర్తు తెలియని మగ శివం లభ్యం అయిందని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఇతని వయసు 35 నుండి 40 వరకు ఉంటుందన్నారు. ఈ శవాన్ని ఎవరైనా గుర్తించినట్లు ఉంటే ఈ నంబరు 8712670624 జగదీశ్వర్ రెడ్డి పెబ్బేరు ఎస్ఐ ని సంప్రదించాలని కోరారు.

' క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో.. దేశాన్ని కాపాడుకుందాం '



వనపర్తి : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సిఐటియు - ఏఐటియుసి ఇతర కేంద్ర ట్రేడ్ యూనియన్ ల నాయకులు పిలుపునిచ్చారు. వనపర్తి ఆర్డిఓ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి మొష పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆగస్టు 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా మహాధర్నా జరపాలని నిర్ణయించా మన్నారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవో లను అమలు చేయాలని కోరారు. మిగిలిన షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతన జీవోలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని, మోటార్ వెహికల్ యాక్ట్-2019, ఎలక్ట్రిసిటీ బిల్లు 2022 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదన్నారు. ఈ మహా ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్, గోపాలకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి సునీత, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాము, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు గడ్డం కుర్మయ్య జిల్లా నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

'అధికార పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు '



వీపనగండ్ల : అధికార పార్టీ కార్యకర్తలకి సంక్షేమ పథకాలు అందుతున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామానికి విచ్చేసి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ, దళిత బంధు, ఆసరా పెన్షన్లు, సంక్షేమ అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ అధికారంలోకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, రేషన్ కార్డులు, నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉద్యోగ భృతి కల్పించడంలో పూర్తిగా వైపల్యం చెందారన్నారు . వచ్చే ఎన్నికల్లో కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పనిచేయాలని పిలుపునిచ్చారు అనంతరం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ ,రాచరిక, అవినీతి పాలన కొనసాగించడం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గద్దె దించేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరుతో అవినీతి పాలన కొనసాగిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీని మార్చి బి ఆర్ఎస్ స్థాపించి భారతదేశంలో ప్రతిపక్ష కూటమి అధ్యక్షునిగా ఎన్నుకుంటే భారతదేశంలో ఉన్న పక్షాలకు ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలిపిస్తామని చెప్పడం ఎక్కడి నుంచి డబ్బులు సంపాదించారని సీఎంను ప్రశ్నించారు కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ ఉమ్మడి మండలం జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపిటిసిల పోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్, ఇంద్రకంటి వెంకటేష్, వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు, వల్లభాపురం నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

'రవాణ రంగ కార్మికులకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలి '



వనపర్తి : రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండల రాజు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎం రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, (సీఐటీయూ) అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి భాను ప్రసాద్కు వారు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్(సీఐటీయూ) అనుబంధం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊసన్న, సూర్యవంశం రాములు, ఉమేష్ గౌడ్. భీముడు వైదు చంద్రయ్యలు పాల్గొన్నారు.

వనపర్తికి ఆర్అండ్బిఎస్ ఈ కార్యాలయం మంజూరు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రానికి ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయం మంజూరైనట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తికి నూతనంగా ఆర్ అండ్ బి ఎస్ఈ కార్యాలయం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



రాబోయే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించాలి

కొత్తకోట : రాబోయే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు క్విట్ ఇండియా డే పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మార్పు మొదలయ్యాక ఎవరూ ఆపలేరు : మంత్రి

నవతెలంగాణ - వనపర్తి

ఒకసారి మార్పు మొదలయ్యాక దాన్ని ఎవరు ఆపలేరని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సగర సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్లో చేరిన 350 మంది కార్యకర్తలకు మంత్రి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షుడు పల్సర్ రమేష్ గౌడ్ జిల్లా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకులు కాంగ్రెస్లో చేరిక

కొత్తకోట : కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ ఆధ్వర్యంలో పాలెం యాదయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన హుస్సేన్, దంతనూర్ నవీన్ రెడ్డి, తిర్మలాయపల్లి నరేష్ నాయుడు తదితరులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పట్టించుకోరా..?

వనపర్తి : రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, ధరణి పోర్టల్, పాస్ బుక్ లో సవరణలు వంటి రైతు సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోదా అని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు ప్రకటించి నెల రోజులు కావస్తున్నా, నేటి వరకు 5 ఎకరాల వరకు మాత్రమే రైతుబంధు ఇచ్చిందని విమర్శించారు. మిగతా రైతులందరికీ రైతుబంధు ఇవ్వలేదన్నారు. రైతులు పెట్టుబడులకు రూపాయలు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు సమస్యలను గుర్తించి తక్షణమే మిగతా రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని, కరెంటు సమస్యలు లేకుండా చూడాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసిందని పేర్కొన్నారు.

కులం ఆదాయ ధ్రువపత్రాల కోసం కోసం ప్రజల ఇబ్బందులు

వనపర్తి రూరల్ : వనపర్తి పట్టణంలో ని మండల కార్యాలయంలో ప్రజలు కులం ,ఆదాయం , వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వనపర్తి జిల్లా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం ప్రకటించిన ముస్లిం మైనార్టీలకు లక్ష రూపాయల రుణం దరఖాస్తు చేసుకోవడానికి రేపే చివరి రోజు ఉన్నందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వనపర్తి తాసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ యాదగిరి లేనందువల్ల దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆర్థిక సహాయం

మదనాపురం : మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలకిష్టన్న గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ బుధవారం బాలకిష్టన్న నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకొని ధైర్యాన్నిచ్చారు. అనంతరం 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.వీరి వెంట పిసిసి మైనారిటీ, ఫిషర్మన్ కార్యదర్శులు అంజద్ అలీ,మహేష్, జిల్లా నాయకులు రామచంద్రయ్య,వేమన్న, సత్యశీల రెడ్డి,వడ్డే కృష్ణ, నారోత్తం రెడ్డి,నెల్విడి విజయ్, శ్రీనివాసులు,శేషన్న, చిన్న బాలకిష్టన్న, చందు, కావలి అశోక్ తదితరులు ఉన్నారు.

గిరిజన చట్టాలపై అవగాహన ఉండాలి

వనపర్తి : గిరిజనులు గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు అదనపు న్యాయమూర్తి బి రవికుమార్ సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం వనపర్తి న్యాయ విజ్ఞాన సదస్సు నాగమ్మ తండాలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు న్యాయమూర్తి బి. రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ట్రైబల్ రైట్స్ గురించి వివరించారు. గ్రామ సర్పంచ్, పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి

వనపర్తి రూరల్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి లేదా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని బహుజన సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ నా గన మోని చేన్న రాములు ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్లు 15 రోజులు గడువు ఇచ్చింది కానీ ప్రజలకు అవసరం ఉన్నటువంటి గృహలక్ష్మి పథకానికి మాత్రం నాలుగు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనంఅని పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజల నిత్యావసరమైనటువంటి వాటిని కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడ్డం మహేశ్,జిల్లా ఎస్.సి.,ఎస్.టి. మానిటరింగ్ సభ్యులు గందం నాగరాజు, బి.వి.ఎఫ్. జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర, వనపర్తి మండల అధ్యక్షులు దండు రాజు, రేవల్లి మండల అధ్యక్షులుఅజయ్, ఉపాధ్యక్షుడు కత్తెపల్లి బండలయ్యబోయ,కార్యదర్శిఎత్తం కుర్మయ్య చింతకుంట మహేశ్,సురేశ్,గందం శ్రీకాంత్,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు టెండర్లు : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష సాగునీటి ప్రాజెక్టుకు సంబం ధించి అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొదటి దశ ఎత్తిపోతల పథకం టెండర్లకు బుధవారం నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట ప్రాంత రైతులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 57,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వీలుంటుందని తెలిపారు. అచ్చంపేట ఎత్తిపోతల పథకం మొదటిదశ నిర్మాణ పనులకు రూ.1061.39 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

బంగారు పతకం సాధించిన నల్లమల్ల వాసి



అచ్చంపేట రూరల్ : సిద్దిపేటలో నిర్వహించిన మరతన్ రన్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన నల్లమల వాసి రమేష్ చంద్ర బంగారు పతకం సాధించడం శుభ పరిణామం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న సిద్దిపేటలో నిర్వహించిన మారాతన్ పరుగు పందెంలో పురుషుల విభాగంలో రమేష్ చంద్ర బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయిలో అచ్చంపేట నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినంద నీయమని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ప్రశంసించే రంగం ఏదైనా ఉందంటే అది ఒక క్రీడారంగమేనని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన నవ్యకు మనస్ఫూర్తిగా శుభాకాం క్షలు తెలిపారు. మెడల్స్ సాధించిన రమేష్ చంద్ర, నవ్యలు హైదారాబాద్‌లోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

'కార్మికులను హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు'

అచ్చంపేట రూరల్ : కార్మికుల కష్టాలను గుర్తించకుండా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఐఎన్‌టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ బుధవారం అచ్చంపేట పట్టణంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు చట్ట బద్దత లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై జీవితాన్ని దుర్భరంగా మారుతున్న లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు మల్లేష్, ఉప్పునుంతల ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు మౌలానా, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ వెంకటేష్, రామస్వామి, ఎస్.శేఖర్, కురుమయ్య పాల్గొన్నారు.

ఒక్కరోజే గడువు.. దరఖాస్తు కోసం బారులు జనం



తాడూర్ : గృహలక్ష్మీ దరఖాస్తుకు ఒక్కరోజే గడువు ఉండడంతో బుధవా రం మండల కార్యాలయానికి ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడానికి మండ ల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి లబ్దిదారులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. దీనిని అదునుగా చేసుకొని మీసేవ, జిరాక్స్ సెంటర్లలో జిరాక్స్‌ల కోసం ఎగబడిన జనానికి రెండు పేపర్లకు 10 నుంచి 20రూపాయల వరకు వసూలు చేశారు. చివరి తేదీ కావడంతో మీసేవ, జిరాక్స్ సెంటర్లు కూడా వారి చేతివాటం చూపించారని రాజు, రాములు, కాశన్న, మల్లేష్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి విషయాలలో అధికారు లు ఎవరిని పట్టించుకోక పోవడం శోచనీయమని వాపోయారు.

ఆధునిక పద్ధతులతో పంటలు పండించాలి



తెలకపల్లి : రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగు ణంగా ఆధునిక పద్ధతులను ఉపయో గించి పంటలు పండించాలని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శైలా, లావణ్యలు అన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్షేత్ర పర్యటనలో భాగంగా పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని రైతులకు స్థానిక రామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో పంటల మార్పిడి ఆవశ్యకత, నీటిపారుదల వనరులు, చెరువులు, కుంటలు, కాలువలు తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా క్షేత్ర పర్యటనలో పత్తి పంటను ఆశించే చీడపీడల నివారణ గురించి రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పూజిత, వాణి, నిఖిత, ఆశ్రిత, ప్రీతి, గ్రామ రైతులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మయ్య, బొందయ్య, ధనుంజయ పాల్గొన్నారు.

'సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి'




కందనూలు : సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కు ర్ చౌరస్తా దగ్గర ట్యాపులు పేర్చి బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16ఏళ్లుగా వృత్తి పై ఆధారపడి పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయకుండా నూతనంగా ఔట్సోర్సింగ్, పద్ధతుల్లో వీరి స్థానంలో ఎంపీహెచ్ఏ రాత పరీక్షల ద్వారా తీసుకో వాలని ప్రయత్నించడం మానుకోవాలన్నారు. జూలై 6న ఎంపీ హెచ్ఏ పోస్టుల భర్తీ కొరకు విడుదల చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వీరికి 180రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో సెకండ్ ఏఎన్ఎం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు ఫర్వీన్, శ్రీవిద్య, ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, మధు, హిమబిందు, భాగ్య, మంజుల, సీత, ఈసీ ఏఎన్ఎం నిరంజనమ్మ, జ్యోతి, పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



ఉప్పునుంతల : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు క్వింటాలకు రూ.70 నుండి రూ.140 కమిషన్ పెంచినందుకు మండల కేంద్రంలో బుధవారం రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా డీలర్లకు హెల్త్ కార్డు ఇవ్వడంతో పాటుగా కరోనాతో చనిపోయిన 100మంది డీలర్ల వారసులకు షాపులు కేటాయించడం, వేబ్రిడ్జ్ ఏర్పాటు, డీలర్ల లైసెన్స్ రెన్యువల్ 2 నుంచి 5సంవత్సరాల వరకు పెంపుదల, హైదరాబాదు నందు రేషన్ భవన్ ఏర్పాటు, చనిపోయిన రేషన్ డీలర్ల అంత్యక్రియలకు నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం, 13రకాల డిమాండ్లను పరిష్కారం చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు కుమార్‌స్వామీ, శంకర్‌నాయక్, అబుబాకర్, తిరుపతయ్య వేణుగోపాల్, సత్యనారాయణ, వెంకటయ్య, లింగమయ్య,నాగలక్ష్మి పాల్గొన్నారు.

కండ్ల కలక నివారణపై విద్యార్థినీలకు అవగాహణ



కందనూలు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఎంజేపీటీడబ్ల్యూఆర్ఐఈఎస్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు కండ్లకలక నిర్మూలణపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, ఛైర్మెన్ డా.కె.సుధాకర్ లాల్ హాజరై విద్యార్థినులకు కండ్లకలక వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఉమమహేశ్వరి, లలిత పాల్గొన్నారు.

కల్వకుర్తి తహసిల్దార్‌గా రాజేందర్ రెడ్డి



కల్వకుర్తి : కల్వకుర్తి తహసిల్దార్‌గా రాజేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రాంరెడ్డి పదోన్నతిపై బదిలీ కావడంతో ఆయన స్థానంలో రాజేంద ర్‌రెడ్డి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో తహసిల్దారును ఎమ్మెల్యే అభినం దించారు. అనంతరం ఆయనకు శాలు వా కప్పి సత్కరించారు. మండలంలోని పరిసర గ్రామాల ప్రజలకు అందుబా టులో ఉండి సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పాలన అందించాలన్నారు.

నవోదయకు దరఖాస్తు గడువు పొడిగింపు

బిజినేపల్లి : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్షకు హాజర య్యేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు ఈనెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం, ఫోటోతో దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మెరిట్‌కే ప్రాధాన్యం..

నవోదయలో ప్రవేశానికి ప్రతిభ గల విద్యార్థుల మెరిట్ తుది ప్రామాణికమని ప్రిన్సిపాల్ అన్నారు. కొన్ని ప్రాంతాలలో కొంతమంది అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి డబ్బు ఇస్తే సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని ఎట్టి పరిస్థితుల్లోనూ నవోదయలో ప్రవేశాలు డబ్బు లేదా సిఫారసులతో సాధ్యం కాదన్నారు. పూర్తిగా అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి సీబీఎస్ఈ ద్వారా ఎంపిక చేయబడతారన్నారు.

హక్కుల సాధన కోసం ఆదివాసులు కలిసి రావాలి : కలెక్టర్

అచ్చంపేట రూరల్ : గిరిజన, ఆదివాసీల ఆర్థిక స్వావలంబన, మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అమ్రాబాద్ మండలం మాన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. గిరిజన ఆదివాసీల పతాకం ఆవిష్కరించి ఆదివాసీల నాయకులైన కొమరం భీమ్, చెంచులక్ష్మి చిత్ర పటాలకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు జల్, జంగల్, జమీన్ అని కొమరం భీమ్ ఆదివాసిల కోసం పోరాడరన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి కోసం కృతనిశ్చయంతో ఉన్నాయని, మీ హక్కులను సమర్థవంతంగా సాధించుకునే క్రమంలో ఆదివాసీలు కలిసి ముందుకు రావాలన్నారు. ఆదివాసీ చెంచులు, గిరిజనులకు మెరుగైన విద్యా, వైద్యం అందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. చెంచు విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. అందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అనువైన ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. ఎంబీబీఎస్ లాంటి ఉన్నత చదువులు చదవాలనుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు. రూ.50లక్షల వరకు సహకారం అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా మెరుగైన ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు జిల్లాలో ఇప్పటికే 250మంది కుటుంబాలకు ఒక్కో యూనిట్ లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేసి వివిధ రకాల యూనిట్లను పంపిణీ చేశామన్నారు. మన్ననూర్, కొల్లాపూర్ ప్రాంతాలు టూరిజంలో అభివృద్ధి చెందుతున్నాయని, చెంచు యువత సైతం గ్రూపులుగా ఏర్పడితే స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కుటుంబంలో మహిళల ద్వారానే ఆర్థిక పరిపుష్టి పెరుగుతుందని, మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ఆ దిశగా మహిళలు అంకురార్పణకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. వైద్యంపై మాట్లాడుతూ వైద్యం కోసం సిబ్బందిని నియమించామని రూ.45లక్షలతో మొబైల్ యూనిట్ వాహనం త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. గత ఏడాది జిల్లా మెడికల్ కాలేజీ వైద్యుల చేత 750 చెంచు కుటుంబాలను ప్రత్యేకంగా దత్తత తీసుకొని ఆరోగ్య సమస్యలపై ప్రొఫైల్ నిర్వహించామన్నారు. అదే తరహాలో మరో 750 కుటుంబాలను త్వరలోనే జిల్లా మెడికల్ కళాశాల వైద్యులు అడాప్ట్ చేసుకుంటారన్నారు.



ఆవాస రక్షణ విషయంలో ఇప్పటికే 102 పక్కా గృహాలు పూర్తి చేశామని, మరో 200 గృహాలు మంజూరు చేశామన్నారు. మరో 600 పక్కా గృహాల మంజూరుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామన్నారు. చెంచులకు ఆదివాసి భూమి హక్కుపత్రాలు మరికొందరికి అందాల్సి ఉందన్నారు. ఆ దిశగా కృషి చేస్తున్నామని, ఇంకా అర్హులకు ఎవరికైనా రాకపోతే వాటి వివరాలు ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇక నుండి నెలలో ఒకరోజు శుక్ర లేదా శని వారాలలో మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో చెంచుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంపై ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీజీడీఓ కమలాకర్‌రెడ్డి, ఐటీడీఏ సీనియర్ అసిస్టెంట్ జాఫర్, లక్ష్మయ్య, ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు, ఆదివాసిల నాయకుడు నిమ్మల శ్రీనివాసులు, ఆదివాసి ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

బూత్ కమిటి సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలి : ఎమ్మెల్యే

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తేజా కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వక్తిత్వ వికాస నిపుణులు కృష్ణచైతన్య రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, భారాస రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే సతీమణి మర్రి జమునరాణి ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటి సభ్యుల పాత్ర కీలకం అని అన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు



పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత 10ఏళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. 3గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో రైతులకు ఎంజేఆర్ ట్రస్టు అధ్వర్యంలో ప్రత్యేక పథకం చేపడుతున్నామన్నారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించాలని అని కోరారు. వలసల పాలమూరు పచ్చని పంటలతో కళకళలాడుతుందన్నారు. ఒకప్పుడు డిగ్రీ కళాశాల లేని నాగర్‌కర్నూల్‌లో ఇప్పుడు మెడికల్ కళాశాల వచ్చిందన్నారు. ఇంత అభివృద్ధి చెందిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బూత్ కమిటి సభ్యులు అందరూ నిబ్బద్ధతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల బూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కందనూలు : కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిదల రాము అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యువజన విభాగం ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ్ దత్ తివారీ మొదటి రాష్ట్రపతి, జితిన్ ప్రసాద భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. 1970లలో సంజయ్ గాంధీ నాయకత్వంలో యువజన కాంగ్రెస్ చెట్ల పెంపకం, కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గృహహింస, వరకట్న మరణాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్‌గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు హబీబ్, నియోజకవర్గ నాయకులు కుచుకుల్ల రాజేష్‌రెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిమ్మజిపేట్ పాండు, తెలకపల్లి జడ్పీటీసీ సభ్యులు సుమిత్ర, ఐతోలు లక్ష్మయ్య, కోటయ్య యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శిలు తిరుపతిగౌడ్, పొలమోని మస్తాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మెఘవత్ శ్రీను, నాగరాజు యాదవ్, మణిదీప్, నాని గౌడ్, ప్రవీణ్, అన్వర్, వరుణ్, రేనయ్య పాల్గొన్నారు.

కోడేరు : కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ కరీం, సాయిరాం రెడ్డి, ఉస్మాన్, చెన్నకేశవులు, చామంతి రాజు, మిద్దెట రామకృష్ణ, ఆదిరాజు, పుట్ట రాము, కృష్ణ, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం యూత్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.





కొల్లాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తాలూకా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు బాలపీరు, మండల యువజన కాంగ్రెస్ కో-ఆర్డినేటలు పడాల నాగబాబు, చెన్నకేశవులు, మైనార్టీ తాలూకా జనరల్ సెక్రెటరీ సయ్యద్, మండల మైనార్టీ అధ్యక్షులు దూదేకుల సయ్యద్, ముష్టిపల్లి నాగరాజు, పెద్ద కార్పాముల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ ఉపాధ్యక్షులు జగన్, మండల యువజన నాయకులు ఆనందు, విష్ణు, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం కల్వకుర్తి పట్టణంలో బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి గడువు పెంచాలని ధర్నా

కల్వకుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి నెల రోజుల గడువు పెంచాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవడానికి 15రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం గృహలక్ష్మి విషయంలో మాత్రం మూడు రోజులు సమయం ఇచ్చిందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు గృహలక్ష్మి పథకానికి రూ.5లక్షలు పెంచి దరఖాస్తు గడువు కూడా పెంచాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.హన్మంతు, సీపీఐ(ఎం) నాయకులు వసంత, రాజు, అంజి, ఓంకారమ్మ, ముత్యాలు, సురేష్, శివ, మహిళలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు కేవలం 3రోజులు మాత్రమే ప్రభుత్వం గడువు ఇచ్చిందని ఆ గడువును నెల రోజులపాటు పొడిగించాలని ఉప్పునుంతల మండల సీపీఐ(ఎం) నాయకులు చింతల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిజమైన పేదలకు ఈ పథకం వర్తించకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సర్టిఫికెట్లు తీసుకోవాల్సిన వారికి కనీసం వారం రోజులైనా పడుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి నెలరోజుల గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తాడూర్ : గృహలక్ష్మికి దరఖాస్తు గడువు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెన్నుపోతుల కాశన్న అన్నారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద చారి, జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, మల్లయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం గడువు 3 రోజులు మాత్రమే ఇచ్చారని ఇట్టి గడవును నెల రోజుల వరకు పెంచాలని బుధవారం సీపీఐ మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కందనూలు : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే తుది గడువును ఆగస్టు 31 వరకు పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం





ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం మూడు, నాలుగు రోజులే గడువు విధించడం వలన ఎక్కువమంది పేదలు అవకాశాన్ని కోల్పోతారన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు దరఖాస్తుకు కావలసిన గుర్తింపు కార్డులన్ని సమర్పించాలంటే సాధ్యం కాదన్నారు. మహిళా పేరుతో స్థలం ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందనే నిబంధన సరికాదన్నారు. అర్హులైన పేదలకు స్థలం భార్య పేరు మీద ఉన్నా, భర్త పేరు మీద ఉన్న పథకాన్ని వర్తింపజేయాలన్నారు. లేదంటే భర్త పేరు మీద ఉన్న స్థలాన్ని భార్య పేరు మీదకు మార్చుకునేందుకు అవకాశం అయినా ఇవ్వాలన్నారు. దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్లు యంత్రాంగం ఉండాలన్నారు. ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి తహసిల్దార్ కార్యాలయం లో ప్రత్యేక సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్, జిల్లా కన్వీనర్ ఎం.రవీందర్ గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షులు మేష లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు జంపుల తిరుపతయ్య, సుధాకర్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, నాయకులు నిరంజన్, శ్రీనివాసులు, పరమేష్ పాల్గొన్నారు

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు సమయం పొడిగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి డిమాండ్ చేశారు.

'క్రీడల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్'

కల్వకుర్తి టౌన్ : క్రీడల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తర్నికల్ తండాలో మూడు రోజులపాటు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం ఆయన బహుమతుల ను ప్రధానం చేశారు. మొదటి బహుమతి కింద రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10వేలతోపాటు సీల్డ్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో అన్ని గ్రామాలలో ఏదో ఒక సందర్భంలో క్రికెట్, కబడ్డీ తదితర క్రీడాపోటీలు ఫౌండేషన్ ద్వారా నిర్వహించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజునాయక్, జంగయ్యగౌడ్, ఇస్తారి, శ్రీపతి రాజు, ఆవ గణేష్, వాసురామ్, అభినవ్ రెడ్డి, హాసన్, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవన మరమ్మత్తులకు రూ.12 లక్షల మంజూరు చేస్తా

కల్వకుర్తి : పట్టణంలోని కోర్టు భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో స్థానిక బార్ అసోసియేషన్ నాయకుల కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తక్షణ సహాయంగా కోర్టు భవన మరమ్మతులకు రూ.12లక్షల మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బుధవారం కోర్టు భవనాన్ని పరిశీలించిన ఆయన న్యాయవాదులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కోర్టు భవన నిర్మాణానికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు, న్యాయవాదులు వెంకట్ గౌడ్, చిందం కృష్ణయ్య, అమరేందర్, వెంకటేశ్వరరావు, జానకి రామ్ యాదవ్, వెంకటేష్, మల్లేష్, జయంత్, అంజనేయులు, ప్రశాంత్, మల్లేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల హామీలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయకపోతే మరో పోరాటా నికి సిద్ధమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన మహా ధర్నాలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం డీపీఓకు వినతిపత్రం ఇస్తూ గురువారం నుంచి విధుల్లో చేరుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బెదిరించడం మానుకొని, సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాము, కురుమయ్య, కాసీం సుల్తాన్, బాలస్వామి, ఈసూప్, శాంతయ్య, కృష్ణ, వెంకటరెడ్డి, రాము, నాగయ్య, తిరుపతయ్య, ఎల్లయ్య, కురుమయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, అలివేలమ్మ, దేవేంద్రమ్మ, వెంకటమ్మ, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.



కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుంది. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు కోలాటం వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులపై భౌతికదాడి సరైంది కాదు

కందనూలు : ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, హైస్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లోకి విద్యార్థి సంఘాలు, మీడియాకు అనుమతి లేదని విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన అనధికారికంగా ఇచ్చిన ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని సచివాలయం దగ్గర ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష, కార్యదర్శులపై డీసీపీ ఉద్దేశ్య పూరితంగా భౌతికదాడి చేయడం దుర్మార్గపు చర్య, ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తు, హక్కులు కోసం పోరాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకత్వాని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మానవ హక్కులు హరించేలా వ్యవరించిన డీసీపీ వెంకటేశ్వర్లుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రకృతి వనం సందర్శించిన మండల అభివృద్ధి అధికారి



బిజినేపల్లి : మండలంలోని మండల అభివృద్ధి అధికారి ఈ.కృష్ణయ్య బుధ వారం పోలేపల్లి గ్రామాన్ని సందర్శించి నర్సరీలో మొక్కలను, పల్లెప్రకృతి వనము, క్రీడా ప్రాంగణ పనులను పరిశీ లించారు. తదుపరి ప్రాథమిక పాఠశా లను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి, విద్యార్థుల వికాసాన్ని పరిశీలించారు. తదుపరి అందరు ఈజీఎస్ సిబ్బందితో వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించి హార్టికల్చర్, అమృత్ సరోవర్, హరితహారం అదనపు టార్గెట్ ఫిట్టింగ్, ప్లాంటింగ్ తదితర విషయాలపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ, మల్లికార్జున్, సర్పంచు అశోక్, వార్డు మెంబర్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి 1196 దరఖాస్తులు

తిమ్మాజీపేట : పేదింటి కల నెరవేర్చి నందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి మండలంలో భారీ స్పందన లభించింది. మండల వాసులు దరఖాస్తు చేసుకునేందుకు రెండవ రోజు తహసిల్దార్ కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. మొదటి రోజు 551 దరఖాస్తులు రాగా, రెండవ రోజు బుధవారం 1196 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తులు స్వీకరించేందుకు తహసిల్దార్ కార్యాలయంలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండవ రోజు మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్లు, ఫోటో స్టూడియోలు కిటకిటలాడాయి.

నడకతో పలు ఆరోగ్య సమస్యలు దూరం

అచ్చంపేట రూరల్ : రోజువారి నడకతో వివిధ ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని జిల్లా రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు పోకల మనోహర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణలు అన్నారు. బుధవారం హార్ట్‌ఫుల్ వాకర్స్ అసోసియేషన్ క్లబ్ సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్ అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నడక వల్ల మొద్దుబారి పోయిన మెదడు మళ్లీ చురుకుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, కృష్ణయ్య టీచర్, వెంకటేష్, రవి, మోహన్ లాల్, రామకృష్ణ, యాదయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నర్సింహ్మా గౌడ్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని 11వ వార్డు పల్కపల్లి రోడ్‌లోని వార్డులలో ఉన్న సీసీరోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలను పరిశీలించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 3వ వార్డులో వున్న స్మశనా వాటికలోని దహన సంస్కారాలకు సంబంధించిన వసతులను పరిశీలించి ఎవ్వరికి ఇబ్బందులు కలుగకుండా నీటి సమస్య ఇతర సమస్యలు తలెత్తకుండా అపరిష్కృతంగా వున్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఏఈ కె.హేమలత, కమీషనర్ శ్రీహరి, రాజులకు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీహరి రాజు, కౌన్సిలర్లు సంధ్య చందు, సోమ్లా, గడ్డం రమేష్, మాజీ కౌన్సిలర్ విష్ణు మూర్తి, బిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వాల్ పోస్టర్ల విడుదల

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద బుధవారం సర్దార్ పాపన్న గౌడ్ 373వ జయంతి జాతీయ వారోత్సవాల పోస్టర్ల నుజిల్లా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు యుగేందర్‌గౌడ్, కట్టా ఉమాశంకర్‌గౌడ్, కోడేరు మండలం అధ్యక్షులు కుందేన ఆంజనేయులు గౌడ్, వంగ అరుణ్ కుమార్‌గౌడ్, శ్రీధర్ గౌడ్, నరేందర్ గౌడ్,పెద్ద లింగస్వామి, మోహన్ గౌడ్, చిన్న లింగస్వామి, కట్ట రమేష్ గౌడ్, నాగరాజు, నిరంజన్ గౌడ్, సత్తూరి నరసింహ గౌడ్, రవీందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరిస్తా : ఎమ్మెల్యే



కల్వకుర్తి : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్ ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు శ్యాంసుందర్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ఎమ్మెల్యేని కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరి స్తున్నారని ఆర్యవైశ్యుల విషయంలో సైతం సానుకూలంగా ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
గురువారం 10 ఆగస్టు 2023



రైతుల సంక్షేమానికి కృషి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



జోగులాంబ గద్వాల : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాలలో కుడికాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పాలమూరు జిల్లా కరువు జిల్లాగానే కష్టాలను, కన్నీటిని దిగమింగుకుని ఇక్కడి జనం బతుకు జీవుడా అంటూ వలసలు వెళ్లేలా చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాలమూరు బిడ్డల తెగువ చూసిన సీఎం కేసీఆర్ మొదటి నుంచే ఈ జిల్లాపై ఎనలేని ప్రేమను చూపించారని అన్నారు. ఒకప్పటి వలసల జిల్లా పాలమూరు ఇప్పుడు అన్నపూర్ణగా మారిందన్నారు. కరోనాతో అల్లాడుతున్న కేరళ ప్రజల ఆకలిని, అవసరాలను తీర్చేందుకు ముందుకొచ్చిందన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేశామని, రైతులకు రైతుబంధు, వ్యవసాయానికి 24గంటలు ఇవ్వడంతో పాటు.. సాగు నీటి అవసరాల కోసం రిజార్వయర్‌లను పూర్తి చేసి వ్యవసాయానికి పెద్ద పీట వేసిందన్నారు. సాగునీటిని అవసరాల కోసం కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ వరకు రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరుగుతుందని, రైతులు నీటిని వృథా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలన్నారు. నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీ రందిస్తా మన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు, ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు నీరు వదలడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, సర్పంచులు శివారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ , బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, భగీరథ వంశీ, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, ముని రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు, బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగించాలి

• బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు బందారి రాజు



గట్టు : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల గడువు పొడిగించాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్నారు. దరఖాస్తు గడువు ఈ నెల 10వ తేదీ వరకే ఉండడంతో దరఖాస్తుదారులు పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉండదని పేర్కొన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి గృహలక్ష్మి పథకం నిరంతరంగా కొనసాగేలా మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కేంద్రంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని, గద్వాల టౌన్ అధ్యక్షులు వాల్మీకి రవి, ఇటిక్యాల మండలం సెక్రటరీ రవి, రేకుల పల్లి గ్రామ ఉపాధ్యక్షులు అశోక్, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆగమేఘాల మీద గృహలక్ష్మి పథకాన్ని దరఖాస్తు స్వీకరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ నెల 10 వరకు చివరి తేదీ గడువు సరిపోదని, ఈ నెల చివరి వరకు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు.అర్హులందరూ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే సహాయం ఏ మూలకు సరిపోదని వారన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మధు , వెంకటేష్ , భాష తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల గడువు పొడిగించాలని దామరగిద్ద మండలం కందెన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.అర్హులైన పతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షలు మంజూరు చేయాలని కోరారు.

గృహలక్ష్మి పథకంను కొనసాగించాలి : సీపీఎం



అలంపూర్ : గృహ లక్ష్మి పథకాన్ని నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అలంపూర్ మండల తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జీ.రాజు, మండల కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం హడావుడిగా ప్రారంభించి 3 రోజులు గడువు విధించడం వలన పేద, మధ్య తరగతి ప్రజలు నష్ట పోతారని, పథకంకు దరఖాస్తు చేసుకోవాలంటే కులం, ఆదాయం, పొజిషన్ సర్టిఫికెట్స్, బ్యాంకు అకౌంట్ కావాలని ప్రభుత్వం మెలిక పెట్టి నిబంధనలు విధించడం వలన 3, 4 రోజులలో సాధ్యం కానిదని, ఈ పథకం అందరికీ అందాలంటే నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పథకం కింద రూ. 3 లక్షలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలని, పెరుగుతున్న గృహ నిర్మాణ ఖర్చులకు అనుగుణంగా మొత్తం రూ.15 లక్షల చెల్లించాలన్నారు. దీంతో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని, దీన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కె. నాగరాజు, పార్టీ సభ్యులు కె.వెంకటస్వామి, మాలిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

గట్టు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విజయ కుమార్ అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ విజయకుమార్ బుధవారం ప్రకటన తెలిపారు.ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు, మండల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

అభ్యసన మిత్రను పకడ్బందీగా నిర్వహించండి

• మండల విద్యాధికారి వెంకటయ్య

ఊట్కూర్ : అభ్యసన మిత్రులను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అనంతరం వివిధ తరగతిలోనీ విద్యార్థుల స్థాయిలను ప్రశ్నలు అడిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా పరిపాలన అధికారి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 45రోజుల అభ్యసన మిత్ర కార్యక్రమంకు సంబంధించి ఏ రోజుకు ఆరోజు వర్క్ షిట్లను పూర్తి చేసి పరిశీలించాలని, మొక్కుబడిగా కాకుండా తప్పనిసరిగా ప్రతి విద్యార్థి నేర్చుకునేలా చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సెలవులు ఎక్కువ తీసుకోకుండా, పాఠశాల సమయాన్ని తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి , ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, లియాకత్, సుజాత, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్

నారాయణపేట టౌన్ : ఆగష్టు 15న భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ పీ.అశోక్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పోలిస్ పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు, గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. సీపీఓ స్పీచ్‌కు సంబంధించిన విషయాలు చూడాలన్నారు. పరేడ్ గ్రౌండ్లో జెండా వేడుకలు ఉన్నందున అందంగా తయారు చేయాలన్నారు. డీఈవో ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫైర్ వారు వాహనం ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు చేయాలని ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థినీ,విద్యార్థులకు తాగు నీటికి వసతి, స్వీట్స్ సమకూర్చాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సీపీఓ అధికారిని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను, శకటాలను ఏర్పాటు చేయాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డీ.ఓ రాంచందర్, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో .. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



జోగులాంబ గద్వాలలో..



నారాయణపేటటౌన్‌లో..


నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం స్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర ంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా పాత కలెక్టర్ కార్యాలయ ఆవర ణలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజుల మహాపడావులో భాగంగా టెంట్ వేసుకుని నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఒకవైపు ధరలు పెంచుతూ ప్రజల పైన భారాల మోపుతూ .. రెండోవైపు దేశ సంపదను స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ శక్తులకు సంపాదనంత కట్టబెడుతూ..మూడో వైపు మత ఛాందసవాదం జాతీయవాద పేరుమీద ప్రజల మధ్య వైశ్యా మ్యాలు పెంచుతూ తన రాజకీయ పబ్బం గడుపు కుంటుందని అన్నారు. దీంతో దేశ సమగ్రతకు, ప్రజాస్వా మ్యానికి, పౌర హక్కులకు విఘాతం చేస్తున్న ఈ దుర్మార్గ మైన విధానాల నుంచి దేశ సమగ్రతను కాపాడాలని అన్నారు. దేశంలో భేటీ బచావో బేటి పడావో అంటూనే దేశ భారత మాత ముద్దుబిడ్డలైన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దేశంలో రోజురోజుకు హింసకాండగా పెరిగిపోతుందని వాపోయారు. అలాగే దేశంలో నిరుద్యోగ సమస్య తారస్థాయి చేరిందని, ధరలు పెరుగుదలతో సామాన్య ప్రజలు కొని,తినలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వ్యవసాయ రంగం మొత్తం సంక్షోభంలో కూరుకుపోయిందని, కార్మికుల హక్కులను కాలరాస్తూ వ్యవసాయ చట్టాలన్నిటిని కోడులుగా మార్చిందని, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా నిధుల్లో కోతపెట్టిందని విమర్శించారు. 2022 విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చి విద్యుత్ మొత్తం ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తుందని, దేశంలో పేదరిక నిర్మూలనకు ఉన్న స్కీంలను రద్దు చేసే కుట్ర పన్నిందని తదితర సమస్యల పరిష్కారంకు దేశంలో కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెనక్కి తీసుకునేందుకు ఐక్య ఉద్యమ పోరాటాల వైపు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, ఏఐ టీయూసీ జిల్లా నాయ కులు రంగన్న, రైతు సంఘం నాయకులు ఆశన్న , సీఐ టీయూ నాయకులు కొత్త పల్లి నర్సింలు , రఘు, రామకృష్ణ, సరస్వతి, పద్మ , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మహాపడావ్ ..

నారాయణపేటటౌన్ : బీజేపీ ప్రభుత్వం మందబలంతో బరిదేగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుండడాన్ని నిరసిస్తూ ఆగస్టు 9,10 తేదీల్లో కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ముందర బుధవారం మహ ధర్నాను సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బీ.నర్సింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కిరణ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీ. యాధిగిరి మట్లాడారు . అనేక త్యాగాలు రక్తతర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం నరేంద్ర మోడీ వేశారని, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నదనీ సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం పని పరిస్థితుల్లో కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నదని అన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమలులోకి తెస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 40 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ వల్ల బానిసత్వంలోకి నెట్టబడ్డారన్నారు. ప్రభుత్వ స్కీం లోని కోటి మంది స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదని వాపోయారు. కార్మిక సమస్యలు పరిష్కరించడం ఇష్టంలేని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతరిస్తున్నదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న.. కనీస వేతనం నెలకు రూ.26,000 నిర్ణయించేందుకు కేంద్ర సర్కార్ అంగీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ విధానం ద్వారా సింగరేణిలో నాలుగు బొగ్గు గనులను వేలం వేసిందని కార్మికులు, పేద మధ్యతరగతిలో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి లో లక్షల కోట్ల రూపాయల వాటాలను అమ్మేందుకు తెగబడినదనీ అన్నారు. కార్పొరేట్లే కొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ఈ విధానాలతో ఉద్యోగ భద్రతతో పాటు దేశ ఆర్థిక నష్టం జరుగుతుందనిఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిందని, ప్రశ్నించే గొంతులను నొక్కడం జైల్లో పెట్టడం, పౌరుల ప్రాథమిక హక్కులను పాతరేస్తున్నదన్నారు. ఉపాధి, నిరుద్యోగం, ఆకలి, ధరలు, అసమానతలు పెంచుతూ ఆరోగ్య రక్షణ లాంటి ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 9 ఏళ్ల మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట 9,10 తేదీల్లో మహాధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివకుమార్, వెంకటప్ప , తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, పుష్ప, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా బ్రేక్



నారాయణపేటటౌన్ : గత 34 రోజుల నుంచి జేఏసీ పిలుపుమేరకు గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె విరమిస్తున్నట్లు బుధవారం నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయ ఏవో నర్సింగరావుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు బలరాం, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్. కిరణ్, బీ.నర్సిములు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీతో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం మంజూరు చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. 34 రోజుల పాటు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె, అసెంబ్లీ సమావేశాల్లో శాసన సభ్యుల ఒత్తిడితో ఎట్టకేలకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో జేఏసీ నాయకులు తేది 7-8-2023న చర్చలు జరిపారని అన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణలో వీరి శ్రమను వెలగట్టాలేమాని, న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందని మంత్రి అన్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లలో ఆర్థికేతర డిమాండ్ల కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియామకం, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, 8 గంటల పని, వారాంతపు, పండుగ సెలవులు వంటివి సమ్మె విరమించిన వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఆర్థికపరమైన డిమాండ్లు జీవో నెం.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం, పర్మనెంట్ తదితర కీలక డిమాండ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి సానుకూలంగా పరిష్కరిస్తామని, అందుకు గాను ఆర్థిక శాఖామంత్రి టీ హరీష్ రావు, తాను బాధ్యత తీసుకుంటామని, ఈ హామీ మేరకు సమ్మెను విరమించాల్సిందిగా రాష్ట్ర జేఏసీకి దయాకర్ రావు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తేదీ 9-8-2032 బుధవారం నా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ సమావేశమై రాష్ట్ర మంత్రి హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఆగస్టు 8 నుంచి సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు రాష్ట్ర జేఏసీ ప్రకటించినట్లు తెలిపారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



జోగులాంబ గద్వాల : కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆట -పాటలతో నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజ నేయులు మాట్లాడుతూ 15 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం, వీఆర్‌ఏ, సెర్ప్ . కాంట్రాక్టు అధ్యాపకులను ఎలా క్రమబద్ధీకరించారో అదే విధంగా ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. బేషరతుగా నోటిఫికేషన్ రద్దు చేసి షరతులు లేకుండా ప్రాణాలకు తెగించి కష్ట పడుతున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, లేనిచో ఈ నెల 16తేదీ నుంచి నిరవధిక సమ్మెకు పునుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ. రంగన్న, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న, ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు పద్మ, విద్యవతి, జ్యోతి, రాధా, భారతి దేవి, కవిత, మాధవి, అరుణ, మద్దమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

– పర్యాటకశాఖ ఎండీ సంయుద్దీన్

అలంపూర్ : అలంపూర్ పుణ్యక్షేత్రం అభి వృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మి స్తున్న ప్రసాద్ స్కీం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పర్యాటకశాఖ ఎండీ సంయుద్దీన్ అ న్నారు. బుధవారం ఆయన ప్రసాదు స్కీం పనులను పరిశీలించారు. పనులను నాణ్యతగా, వేగవ ంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూ చించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య, ధర్మకర్తలు డీజిల్ రాజ్, ఆలయ ముఖ్య అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక





మల్దకల్ : మండలంలోని కుర్తిరావల్ చెరువు, తాటికుంట గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుర్తిరావల్ చెరువు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దేవన్న మాదిగ,ఉపాధ్యక్షుడిగా వెంకటన్న మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దావీదు మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఆటో రాజు మాదిగ ఎన్నికయ్యారు. తాటికుంట ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ప్రకాష్ మాదిగ. ఉపాధ్యక్షుడిగా స్టీవెన్ మాదిగ, ప్రధాన కార్య దర్శిగా ప్రేమిస్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, బుచ్చన్న, ఏసేపు, భాస్కర్, మల్దకల్, గజ్జెలన్న, దేవరాజు, బుడ్డన్నలను ఎన్నుకున్నారు. కుర్తిరావల్ చెరువు, తాటికుంట గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అడ్డాకుల మోషన్న మాదిగ, మండల మాజీ అధ్యక్షులు తిమ్మన్న మాదిగ నేతృత్వంలో ఏర్పాటు చేసిన నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు డీ.కే సుందర్ రాజు మాదిగ, జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ హాజరై మాట్లాడారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించెంతవరకు ప్రతి ఒక్కరూఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 16న మందకృష్ణ మాదిగ గద్వాల్ కు విచ్చేస్తున్న తరుణంలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామీణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్ మాదిగ, ఆనంద్ రావు మాదిగ, హర్షవర్ధన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గట్టు :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటుకు ఎమ్మా ర్పీఎస్ సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానుయేలు, బల్గెర ముక్కెరన్న ఆధ్వర్యంలో మంగళవారం గట్టు మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జి.మహేష్, అధికార ప్రతినిధిగా జీ.ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా పీ.రాజు, కార్యదర్శిగా కుమార్, సభ్యులుగా కె. గోపాల్, జీ.సాగర్, రాజు, సందీప్, జీ.రాజు, కుమార్, ప్రకాష్, పీ.రాజు, వీ.బస్వరాజు, పీ.ప్రాణేష్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బస్వరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఇన్‌చార్జి బల్గెర ఏసన్న మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఎస్సీ వర్గీకరణతోనే సాధ్యమన్నారు. ఆగస్ట్ రెండవ వారంలో జరిగే మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని కోరారు.

తాటికుంటను సంర్శించిన .. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సెంట్రల్ టీం

మల్దకల్: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా సెంట్రల్ టీం బుధవారం మండలంలోని తాటికుంట గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో తడి , పొడి చెత్త నిర్వహణ ఎలా జరుగుతుందో ఇంటింటికీ తిరిగి వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికీ టాయిలెట్స్ వాడుతున్నారా లేదా అనేది పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో టాయిలెట్స్ లలో నీళ్ల , సబ్బు అందుబాటులో ఉన్నాయా లేదా అనే దానిపై పరిశీలించారు.శేగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సక్రమంగా ఉందా.. లేదా వానపాముల ద్వారా ఎరువు తయారీ జరుగుతుందా లేదా అనే దానిపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, సర్పంచ్ అంజి , టీ ఏ ఎస్ ఎస్ జీ టీమ్ మెంబర్స్ పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తొలిమెట్టు 2వ శిక్షణ..

మల్దకల్ మండలకేంద్రంలో కొనసాగుతున్న తొలిమెట్టు 2వ శిక్షణను కార్యక్రమం, ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర బృందం పరిశీలకులు మణికంఠ , చంద్ర శేకర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పై వారు ఆర తీశారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరితో పాటు ఎంఈ ఓ కొండా రెడ్డి, జిల్లా పరిశీలకులు షెక్షవలి ,రాఘవేంద్ర, సీఎస్ఓ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్విట్ ఇండియా డే



జోగులాంబ గద్వాల : క్విట్ ఇండియా డే సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, జెడ్పీ చైర్పర్సన్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా పటేల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉప్పుసత్యాగ్రహం, నిరాహార దీక్షలు, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పెద్దపెద్ద ఉద్యమాల ద్వారా బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమి కొట్టేందుకు మహాత్మా గాంధీతో కలిసి పండిత్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ఎంతో మంది మహానేతలు చేసిన వీరోచిత పోరాటం క్విట్ ఇండియా ఉద్యమం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీ గ్రేడ్ విద్యార్థుల సంఖ్యను తగ్గించాలి

• మండల కాంప్లెక్స్ నోడల్ అధికారి వెంకటయ్య

మాగనూర్ : పాఠశాలల్లో సీ గ్రేడ్ విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని మండల కాంప్లెక్స్ నోడల్ అధికారి వెంకటయ్య సూచించారు. బుధవారం మాగనూరు మండలకేంద్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు వెలుగు అభ్యాస మిత్ర కార్యక్రమం సంబంధించి మండల కాంప్లెక్స్ నోడల్ అధికారి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమంను ప్రతి ఉపాధ్యాయుడు సూచనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో సీ గ్రేడ్ విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు బలోపేతం కావాలని ఇందుకుగాను ఉపాధ్యాయులంతా సహకరించాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింహులు మాట్లాడుతూ పాఠశాలలో నూతనంగా అమలవుతున్న ఈ కార్యక్రమం ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసేలా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు డీఆర్పీ నరేందర్, రాఘవేంద్ర, లక్ష్మణ్, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, తిరుపతి, లక్ష్మారెడ్డి, బలరాం, తిమ్మన్న, శ్రీనివాస్, దీప, పావని, శ్రీవిద్య రూన్సీ, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో బుధవారం రేషన్ డీలర్లు ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రేషన్ డీలర్లకు కమిషన్ పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు సర్వరాజ్ అన్సారీ ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మల్దకల్ : మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన బీజేపీ వార్డ్ సభ్యుడు నాగరాజు ,బుచ్చన్న, నాగన్నలు బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకురాలు జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అమరావాయి కృష్టారెడ్డి, ఉపసర్పంచ్ నరసింహులు,వార్డ్ మెంబర్ తిమ్మప్ప, జంగం శేఖరయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.